# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 133 గుంటూరు, శుక్రవారం 23- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.



సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## శాంతి బోర్డు ను ప్రారంభించిన ట్రంప్..




**దావోస్, జనవరి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గాజా శాంతి బోర్డును ప్రారంభించారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు–2025 వేదికగా దీనిని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ట్రంప్ పలు వ్యాఖ్యలు చేశారు. ప్రతిఒక్కరు ఈ మండలిలో భాగం కావాలని , ఐరాసతో సహా అందరితో కలిసి పనిచేస్తానని ట్రంప్ వెల్లడించారు. ఇందులో శాశ్వత సభ్యత్వం పొందాలనుకునే దేశం ఒక బిలియన్ డాలర్లు (రూ. 9వేల కోట్లకు పైగానే) చెల్లించాల్సి ఉంటుంది. ఈ బోర్డులో సభ్య దేశంగా పాకిస్థాన్ ఉండటం గమనార్హం. గాజా పునర్నిర్మాణాన్ని, పాలనను పర్యవేక్షించడం కోసం బోర్డును ఏర్పాటు చేస్తానని కొన్ని రోజుల క్రితం ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ బోర్డుకు ట్రంప్ ఛైర్మన్ గా వ్యవహరించనున్నారు. ఆ హోదాలో ఆయన తనకు నచ్చిన కొంత మంది సభ్యులను మాత్రమే నియమిస్తారని అందరూ భావించారు. కానీ శాంతి బోర్డులో చేరమని ఇప్పటివరకు ఆయన 50 మందికిపైగా దేశాధినేతలకు ఆహ్వానాలు పంపారు. ఇందులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వంటి దేశాధినేతలు ఉండటం గమన్హారం. ప్రపంచ శాంతి కోసం ఏర్పాటు చేసిన ఐక్యరాజ్య సమితి స్థానంలో ట్రంప్ ఈ శాంతి బోర్డును తీసుకువస్తున్నారనే టాక్ వినిపిస్తోంది.

## జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

# 15 మంది మావోయిస్టుల మృతి

**రాంచీ, జనవరి 22:** దేశంలో మావోయిస్టుల నిర్మూలనకు కేంద్రం విధించిన గడువు మరి కొద్ది రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో మావోయిస్టులకు మరోసారి భారీ ఎదురు దెబ్బ తగిలింది. జార్ఖండ్ సింగ్‌భూమ్ జిల్లాలోని కిరిభూమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 15 మంది మావోయిస్టులు మరణించారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ఒడిశా, జార్ఖండ్‌లతో పాటు ఛత్తీస్‌గఢ్ – తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఇప్పటికే కూంబింగ్‌ను తీవ్రతరం చేయడంతో ఆ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం దాదాపుగా తగ్గిపోయింది. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం ప్రాంతాన్ని ఇప్పటికే భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అయితే.. ప్రస్తుతం మావోయిస్టు కేంద్ర కమిటీలో ఉన్న పలువురు అగ్రనేతలు వయో భారంతో ఉన్నారు. వారే లక్ష్యంగా ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతం సహా సరిహద్దు రాష్ట్రాల్లో కూంబింగ్‌ను తీవ్రతరం చేశాయి భద్రతా బలగాలు. నిర్దేశించుకున్న



లక్ష్యం కోసం కేంద్రం.. ఆ దిశగా అడుగులు వేస్తోంది.

ఈ ఏడాది మార్చి 31 నాటికి

2 లో




# ఏపీ బ్రాండ్ విస్తరణకు

# దావోస్ దోహదం

**అమరావతి, జనవరి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పెట్టుబడుల ఆకర్షణకు, నూతన ఆవిష్కరణలకు దావోస్ అద్భుత వేదిక అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దావోస్ పర్యటనలో మూడో రోజు బుధవారం ఆయన అంతర్జాతీయ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, ప్రభుత్వ పాలసీల గురించి వివరించారు. గతంలో ఉమ్మడి ఏపీని, ప్రస్తుత విభజిత ఆంధ్రప్రదేశ్‌ను బ్రాండింగ్ చేసేందుకు ప్రపంచ ఆర్థిక సదస్సును తాను వేదికగా ఉపయోగించుకుంటున్నానని అన్నారు. “రాష్ట్రానికి బ్రాండింగ్ వస్తే పెట్టుబడులు వస్తాయి. పెట్టుబడులు వస్తే అభివృద్ధి జరుగుతుంది. అభివృద్ధి జరిగితే పేదలకు సంక్షేమం అందించవచ్చు. సింగపూర్ మాజీ అధ్యక్షుడు లీ క్వాన్ యూ , మలేషియా మాజీ అధ్యక్షుడు మహాతీర్ మహ్మద్ నాకు స్ఫూర్తి. పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇవ్వడంతో పాటు ఉత్పత్తి వేగంగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నాం. విశాఖకు గూగుల్ కంపెనీ రాక రాష్ట్రాభివృద్ధిలో గొప్ప ముందడుగు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఈ విషయంలో చూపిన చొరవ, ఫాలోఅప్ వల్లే ఈ పెట్టుబడులు సాధించ గలిగాం. మా ప్రభుత్వం వచ్చిన వెంట నే గూగుల్ పెట్టుబడులపై లోకేశ్ సంప్రదింపులు ప్రారంభించారు. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంతో పరిస్థితులు పూర్తిగా మారుతు న్నాయి. రాష్ట్రంలో అగ్రిటెక్ విధానాన్ని అమలు చేస్తున్నాం. టెక్నాలజీ, టెలికాం, విద్యుత్తు, ఏవియేషన్, నేషనల్ హైవేస్ రంగాల్లో చేపట్టిన సంస్కరణలతో దేశ దశా దిశా మారిపోయింది. 30 ఏళ్ల కిందట దేశ అభివృద్ధిలో కీలక అడుగులు పడ్డాయి. నేడు ప్రతి రంగంలోనూ దేశం అద్భుత పురోగతి సాధిస్తోంది. అప్పుడూ ఇప్పుడూ సంస్క రణలను అందిపుచ్చుకుంటున్నాం. ఈ సంస్కర ణలే రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పిస్తు న్నాయి'' అని చంద్రబాబు అన్నారు.“రాజధాని నిర్మాణం ఒక

2 లో

## మైనర్లకు సోషల్ మీడియా బ్యాన్..

**ఇంటర్నెట్‌డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌లో 16 ఏళ్లలోపు పిల్లలు ఇక సోషల్ మీడియాను వినియోగించలేరా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. అయితే, ప్రస్తుతానికి అలాంటి విధానం ఏదీ లేదు కానీ.. భవిష్యత్‌లో మాత్రం ఈ విధానం అమల్లోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంత్రి నారా లోకేష్ తాజాగా చేసిన కామెంట్సే ఇందుకు నిదర్శనం అని చెప్పొచ్చు. దావోస్ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్.. బ్లూమ్‌బర్గ్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో చిన్న పిల్లలు సోషల్ మీడియా వినియోగించడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా మైనర్ల సోషల్ మీడియా వినియోగంపై నియంత్రణ విధించాలని భావిస్తున్నట్లు తెలిపారు. 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా కంటెంట్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేని పరిస్థితి ఉందని, వారి భద్రత దృష్ట్యా బలమైన చట్టపరమైన వ్యవస్థ అవసరమవుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే పిల్లల సోషల్ మీడియా వినియోగంపై నియంత్రణ విధించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు.



**ఆస్ట్రేలియాలో 16 ఏళ్ల లోపు పిల్లలు సోషల్** మీడియా ప్లాట్‌ఫామ్‌ను వాడకుండా నిషేధం విధించారు. పిల్లలు సోషల్ మీడియాను అతిగా వినియోగించడం వలన శారీరకంగా, మానసికంగా ఎంతో ప్రభావితం అవుతున్నారు. దీనిని గమనించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం.. పిల్లలు సోషల్ మీడియా వినియోగంపై బ్యాన్ విధించింది. భారత్‌లోనూ ఇలా చేస్తే బాగుండనే అభిప్రాయం చాలామందిలో వ్యక్తమవుతోంది. ఇప్పుడు మంత్రి నారా లోకేష్ దావోస్ వేదికగా సోషల్ మీడియా వినియోగంపై చేసిన వ్యాఖ్యలు.. మరోసారి ఆ అభిప్రాయానికి బలాన్నిచ్చినట్లయ్యింది.

## కోటప్పకొండ కొత్తపాలెం రోడ్డును ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 22,** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి భక్తులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. శివరాత్రి ఉత్సవాలలోపు రహదారి సౌకర్యం కల్పిస్తామన్న హామీని నెరవేరుస్త. కోటప్పకొండ – కొత్తపాలెం గ్రామాల మధ్య నిర్మించిన నూతన రహదారిని గురువారం ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. రూ. 3.9 కోట్ల పంచాయతీరాజ్ నిధులతో 8 కిలోమీటర్ల మేర ఈ రోడ్డును నిర్మించారు.కోటప్పకొండ క్షేత్ర దర్శనం అనంతరం కొండ దిగువన ఉన్న శివస్థూపం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. ఆ తర్వాత రోడ్డుపై కొంత దూరం నడిచి, నిర్మాణ నాణ్యతను స్వయంగా పరిశీలించారు. గత అసెంబ్లీ సమావే శాల సందర్భంగా, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు ఈ రోడ్డు ఆవశ్యకతను పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. భక్తుల ఇబ్బందులను తొలగించేందుకు ఈ రహదారి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పవన్, శివరాత్రి నాటికి రోడ్డును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నూతన రహదారితో మహాశివరాత్రి ఉత్సవాలకు తరలివచ్చే సుమారు లక్షన్నర మంది భక్తుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. అంతేకాకుండా, కొత్తపాలెం గ్రామ పరిసరాల్లోని రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు, గోనేపూడి పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు కూడా ఈ రోడ్డు ఎంతగానో ఉపయోగపడనుంది. రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా గోనేపూడి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు పవన్ కల్యాణ్‌ను కలిసి, తమ కోసం రహదారి నిర్మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ పాఠశాలకు క్రీడా మైదానంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఈ పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్కోటప్పకొండలో చేపట్టను న్న గిరిప్రదక్షణ మార్గం నమూనా లేఅవుట్‌తో పాటు, జింకల పార్కును కూడా పరిశీలించారు.

## నాడు లోక్‌సత్తా పార్టీ గుర్తు..

# నేడు టీవీకే పార్టీకి..



**ఇంటర్‌నెట్ డెస్క్:** కేంద్ర ఎన్నికల సంఘం తమిళ స్టార్ హీరో విజయ్‌కి చెందిన 'తమిళగ వెట్రి కళగం' పార్టీకి గురువారం

2 లో

## మిర్చి, ఆయిల్‌పామ్ ధరలు ఆశాజనకం: అచ్చెన్న

**అమరావతి, జనవరి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో ఈ ఏడాది మిర్చి, ఆయిల్‌పామ్ పంట ఉత్పత్తుల ధరలు ఆశాజనకంగా, రైతులకు లాభసాటిగా ఉన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గతేడాది మిర్చి ధర పడిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్రంతో మాట్లాడి, మార్కెట్ జోక్యం ధరను ప్రకటించి, ధరలను స్థిరీకరించిందని గుర్తు చేశారు. గురువారం మంత్రి ఒక ప్రకటన చేస్తూ.. గత సీజన్‌లో మిర్చి కామన్ వెరైటీలకు క్వింటా రూ. 12,500, స్పెషల్ రకాలకు రూ. 13,500 పలకగా, ప్రస్తుతం చాలా రకాలు రూ. 15,000 నుంచి రూ. 19,500



## శాంతి బోర్డును ప్రారంభించిన ట్రంప్.

యూఎన్‌వో ఎంతో చేయాల్సి ఉందన్నది, అలా చేసుంటే ఈ శాంతి మండలి అవసరమే ఉండేది కాదని ఆయన వెల్లడించారు. దీంతో ఆయన ఏర్పాటు చేసిన ఈ బోర్డు కేవలం గాజాకే పరిమితం కాదని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించాలనేది ట్రంప్ ఉద్దేశమని విషయం స్పష్టమవుతోంది. గాజా కోసం ఏర్పాటు చేసిన శాంతి బోర్డుకు సంబంధించి ట్రంప్ ఆధ్వర్యంలో పలువురు దేశాధినేతలు సంతకాలు చేశారు. వారిలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా ఉన్నారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య ట్రంప్ కుదిర్చిన 20 సూత్రాల కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగానే గాజా శాంతి బోర్డును ఏర్పాటు చేశారు.

## జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 15 మంది మావోయిస్టుల మృతి

దేశంలో మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ఆపరేషన్ కగార్‌ను అమలు చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. దీంతో దేశంలో మావోయిస్టుల ప్రభావిత రాష్ట్రాల్లో కూంబింగ్ తీవ్రతరం చేసింది. అందులో భాగంగా ఇటీవల.. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లలో వందాలది మంది మావోయిస్టులు మరణించారు. మరికొందరు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. వారిలో అగ్రనేతలు సైతం ఉండటం గమనార్హం.

## ఏపీ బ్రాండింగ్ దావోస్!

అవకాశంగా భావిస్తున్నా. ఒక అద్భుతమైన ప్రణాళికతో రాజధాని నిర్మాణం జరుగుతోంది. అమరావతి భవిష్యత్తు నగరంగా ఉంటుంది. టెక్నాలజీ, గ్రీన్-బ్లూ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నాం. టూరిజం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. రాష్ట్రంలో అద్భుతమైన పర్యాటక కేంద్రాలున్నాయి. చైనా, జపాన్ సహా అనేక దేశాల్లో ఉన్న ఏజింగ్ సమస్య భారత దేశానికి ఒక గొప్ప అవకాశంగా అందుతోంది. దీనిని ఒక వరంగా మలచుకుంటున్నాం. సమర్థ మానవ వనరులు, టెక్నాలజీ భారత దేశానికి ఇప్పుడు బలమైన ఆస్తి. ఒకప్పుడు భారత దేశంలో ఎలకా(న్టిక్స్ వస్తువులు దిగుమతి చేసుకునేవారు. ఇప్పుడు ఎగుమతులు చేసే స్థాయికి ఎదిగాం. గతంలో డబుల్ గ్రోత్ అంటే నమ్మలేదు.. ఇప్పుడు నిజమైంది" అని చంద్రబాబు అన్నారు.

## నాడు లోక్‌సత్తా పార్టీ గుర్తు.. నేడు టీవీకే పార్టీకి..

'విజిల్' గుర్తును కేటాయించింది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ విజిల్ గుర్తు మీద పోటీ చేయనుంది. విజయ్ పార్టీకి కేటాయించిన 'విజిల్' గుర్తుకు తెలుగు నేలతో మంచి అనుబంధం ఉంది. గతంలో తెలుగు నాట విజిల్ గుర్తు 'లోక్‌సత్తా' పార్టీకి కేటాయించింది ఎన్నికల సంఘం. సామాజిక సంక్షేమం, రాజకీయ సంస్కరణలే లక్ష్యంగా మాజీ ఐఏఎస్ అధికారి డా.జయప్రకాశ్ నారాయణ్ 2006లో లోక్ సత్తా పార్టీని స్థాపించారు. 2006 డిసెంబర్ 22వ తేదీన అధికారికంగా పార్టీ రిజిస్ట్రేషన్ జరిగింది. ఎన్నికలకు కొన్ని నెలల ముందు లోక్ సత్తా పార్టీకి ఈసీ విజిల్ గుర్తు కేటాయించింది. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో లోక్ సత్తా పార్టీ తరఫున విజిల్ గుర్తుపై పోటీ చేసిన జయప్రకాశ్ నారాయణ్ విజయం సాధించారు. ఆయన కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి శాసనసభలో అడుగుపెట్టారు. ప్రస్తుతం.. ఆ పార్టీ క్రియాశీల రాజకీయాల్లో లేకపోయినా.. ఇప్పటికీ విజిల్ గుర్తు అంటే ముందుగా లోక్ సత్తానే గుర్తుకొస్తుంది.

## మిర్చి, ఆయిల్‌పామ్ ధరలు ఆశాజనకం: అచ్చెన్న

పలుకుతున్నాయని తెలిపారు. ఆయిల్‌పామ్ టన్నుకు సగటున రూ.19,579 ధర పలుకుతోందన్నారు. గత పదేళ్లలో ఇది అత్యధిక సగటు ధర అని, గత ఏడాది 24,130 హెక్టార్లలో కొత్తగా ఆయిల్‌పామ్ సాగు పెరిగిందని తెలిపారు. మిర్చి రైతులు పంటల వైవిధ్యాన్ని పాటించడం, కూటమి ప్రభుత్వం తీసుకున్న రైతు అనుకూల నిర్ణయాలతో మిర్చి ధర పెరుగుతోందన్నారు. గతేడాది మాజీ సీఎం జగన్.. వ్యతిరేక ప్రకటనలతో రైతుల జీవితాలతో ఆడుకున్నాడని మండిపడ్డారు. ధరలు తగ్గిన వెంటనే రైతులకు భయం కలిగించేలా, మార్కెట్ మరింత పతనమయ్యేలా తప్పుడు ప్రకటనలు చేశారని మండిపడ్డారు.

## డాక్టర్ మురళీకృష్ణ యాదవ్ నో అభినందించిన వై.వి



**కనిగిరి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి** నివైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మురళీకృష్ణ యాదవ్ కు చెందిన సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను గురువారం మాజీ రాజ్యసభ సభ్యులు వై.వి సుబ్బారెడ్డి సందర్శించారు. నూతనంగా నిర్మించిన ఆసుపత్రి నందు సౌకర్యాలు, అందిస్తున్న వైద్య సేవలను గురించి వై.వి సుబ్బారెడ్డి మురళీకృష్ణను అడిగి తెలుసుకున్నారు. కరోనా సమయంలో మురళీకృష్ణ యాదవ్ అందించిన సేవలను గుర్తుచేసుకొని వై వి సుబ్బారెడ్డి ఆయనను అభినందించారు.

## తాసిల్దార్ చేతుల మీదుగా ఎండాస్మెంట్ కాపీ అందుకున్న దృశ్యం.





**గుత్తి, క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** గుత్తి మండలం కరిడికొండ పంచాయతీ లో ఉండే సర్వే నంబర్ 117-2 లో వైఎస్ఆర్సిపి మాజీ సర్పంచ్ మరియు మాజీ ఎంపీపీ కె ఎస్ ఫైరోజ్ బేగం మరియు వారి కుటుంబ సభ్యులు సర్వే నంబర్ 117-2 లో విస్తీర్ణం 2 ఎకరాల భూమి అవార్డు నెంబర్ 1/2007 కరిడికొండ ప్రకారం ఈ 2 ఎకరాల భూమి 2007 సంవత్సరంలో నేషనల్ హైవే యాక్ట్ కింద ప్రభుత్వ వారు స్వాధీన పరుచుకొని ఎకరాకి 80 వేల రూపాయలు చొప్పున 2 ఎకరాలకు 1,60,000 కేఎస్. ఫైరోజు బేగం కి అప్పటి కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు రూపంలో డబ్బులు ఇచ్చి భూమిని ప్రభుత్వం వారు స్వాధీన పరుచుకున్నారు. కే ఎస్. ఫైరోజ్ బేగం మరియు ఆమె భర్త కేఎస్ ఉమర్ అప్పటి తాసిల్దార్ కి ముడుపులిచ్చి రెవెన్యూ రికార్డులో తన పేరు మీద 1.92 సెంటు లు నేషనల్ హైవే రోడ్డు భూమిని ఎక్కించుకొని ప్రభుత్వాన్ని మోసం చేసి ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్కడ డాబా, రెస్టారెంట్ ని ఏర్పాటు చేసుకుని చలామణి అవుతున్నారు. ఈ విషయంపై ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ గుత్తి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షేవలి సీఎం ఆఫీస్ కి, జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయగా గుత్తి తాసిల్దార్ పుణ్యవతి ఈ విషయంపై విచారణ జరిపి నేను ఇచ్చిన ఫిర్యాదు నిజమే అని పరిశీలించి 117-2 లో ఉన్న 2 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వ మిగులు భూమి కింద మ్యుటేషన్ చేసి ఎండాస్మెంట్ కాపీని కూడా ఇచ్చారు. తొందర్లో ఆ భూమిని ప్రభుత్వం స్వాధీన పరచుకొని అప్పట్లో జరిగిన దొంగ రిజిస్ట్రేషన్ కూడా రద్దు పరుస్తామని హామీ ఇచ్చారు. సయ్యద్ షేవలి మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని కాపాడి ఫిర్యాదు పై వెంటనే చర్యలు తీసుకున్న తాసిల్దార్ కి కృతజ్ఞతలు తెలిపారు. దానితోపాటు కె ఎస్. ఫైరోజు బేగం మరి అతని భర్త కె.ఎస్ ఉమర్ మరియు వారి ఇద్దరి కుమారులు మరియు వారి అనుచరులతో నామీద దాడి చేస్తామని ప్రచారం చేస్తున్నారు.నాకు నా కుటుంబానికి ప్రాణహాని ఉంది నాకు నా కుటుంబానికి ఏం జరిగినా దానికి బాధ్యులు కేఎస్ ఉమర్ మరియు వారిద్దరు కుమారులు మరియు వారి అనుచర వర్గం మే అని తెలిపారు. తప్పును తప్పు అని చూపిస్తే చంపుతాము, నరుకుతాము అని బెదిరిస్తున్నారు. తొందర్లో ఈ విషయంపై భారత రాష్ట్రపతి కి, రాష్ట్ర గవర్నర్ కి, రాష్ట్ర డిజిపి కి ఫిర్యాదు చేస్తానని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ గుత్తి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షేవలి తెలిపారు.

## హిందూ ధర్మాన్ని కాపాడడమే మా లక్ష్యం. సత్యవతి



**బిక్కవోలు క్రైం కౌంటర్ జనవరి 22.** తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో హిందూ సంప్రదాయం హిందూ దర్మం ను కాపాడాలనే సంకల్పంతో అనేక భక్తి పూర్వక సేవా కార్యక్రమంలు నిర్వహిస్తున్న కొవ్వూరి సత్యవతి రామా రెడ్డి దంపతులను పలువురు ప్రశంసిస్తున్నారు.

తన తండ్రి నేర్పిన భక్తి భావం, సూర్తి తో భజన బృంధాలు ఏర్పాటు చేసి అనేక దేవాలయంలలో భజనల ద్వారా భక్తి భావం పెంచి సత్యవతి తండ్రికి తగ్గ తనయ గా గ్రామం లో కీర్తి సంపాదించారు.

8నుండి 30మంది వరకూ ఆడపిల్లలను ఒక చోటికి చేర్చి వారికి కర్ర ముక్కలు తో అదే విధంగా తయారు చేసి దానిని కోలాటం అనే పేరుతో పిలుస్తూ వారికి ఒక విధమైన దుస్తులు, గజ్జెలు తో ఒక లయబద్దమైన నృత్యం నేర్పించి అ బ్యాచ్ తో రామాలయం ల వద్ద దేవుడిని కీర్తిస్తూ సంగీతంతో కూడిన పాటలు దానికి అనుబంధం నృత్యం గుండ్రంగా తిరుగుతూ అందరినీ భక్తి సంద్రం లో మునిగిపోయేలా చేస్తారు.

ఇటువంటి బృందాలు అనేకం ఏర్పాటు చేసి సత్యవతి రామారెడ్డి దంపతులు అనేక దేవాలయం ల వద్ద ప్రదర్శనలు ఇచ్చారు. ఎంతో శ్రమతో కూడుకున్న ఈ కోలాటం బృందాలు ఏర్పాటు నుండి ప్రదర్శన ఇచ్చే స్థాయికి రావడానికి సత్యవతి రామారెడ్డి కృషి అమోఘం. అ ప్రదర్శన విజయవంతం అయ్యాక కలిగే ఆనందం చెప్పలేనిదని వారు తెలిపారు ఇలా ప్రదర్శన ఇచ్చిన బృందాలను తామే ఖర్చులు పెట్టి తిరుపతి స్వామి వారి సేవకు తీసుకుకొని వెడతామని తెలిపారు. ప్రదర్శన ఇచ్చే సమయంలో వచ్చే బహుమతులు ఈ ఖర్చులకు ఉపయోగిస్తామని తెలిపారు.ఒక పక్క తమ కుటుంబం మరో పక్క దేవుడి సేవ. ఇది ఒక బాధ్యత గా నిర్వహించడం మాటలు కాదు. కళ్ళబొల్లి మాటలు చెప్పి అ మాటలతో సొమ్ములు సంపాదించి సోకులు చేసుకొనే వారు ఉన్న ఈ రోజులలో తమ సమయం వెచ్చించి అ దేవ దేవుని సేవ ఒక పక్క, సనాతన ధర్మ పరిరక్షణ మరో పక్క చేపట్టి హిందూ మత ఐక్యత కోసం కృషి చేస్తున్న సత్యవతి రామా రెడ్డి లను హిందూ సమాజం అభినందించి ప్రోత్సాహం అందించవలసిన అవసరం ఉంది. ఇటీవల బలభద్రపురం గ్రామంలో జరిగిన శ్రీ వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవం లో వీరి కోలాట ప్రదర్శన ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అనడంలో సందేహం లేదు.

## ఐ హెచ్ఆర్ఎఫ్ ఆధ్వర్యంలో భార్యాభర్తలను కలిపిన సిఐ ఎస్ఐ





**క్రైమ్ కౌంటర్ న్యూస్ : బనగానపల్లె** ఐ హెచ్ఆర్ఎఫ్ ఆధ్వర్యంలో భార్యాభర్తల సమస్యను సకాలంలో పరిష్కరించి కాపురం చక్కదిద్దిన బనగానపల్లె సీఐ ఎస్ఐ బనగానపల్లె మండలం ఎర్రగుడి గ్రామానికి చెందిన మహాలక్ష్మి వా/రా వెంకట చలమ ప్యాపిలి మండలం మునిమడుగు గ్రామానికి చెందిన రామ్మోహన్ ఇరువురి భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో గత రెండు సంవత్సరాల నుండి దూరంగా ఉన్నారని వీరిద్దరు భార్యాభర్తలకు ఒక పాప ఉందని భార్యాభర్తల మధ్య సమస్యను ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ సంస్థ కు తెలుపుగా ఐ హెచ్ఆర్ఎఫ్ సంస్థ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్ కె. కంబగిరి స్వామి గురువారం బనగానపల్లె టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ప్రవీణ్ కుమార్ తీసుకెళ్లడంతో సిఐ ఆదేశాలనుసారం ఎస్ ఐ కల్పన గారి ఆధ్వర్యంలో ఇరువురి భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి కుటుంబాలతో మాట్లాడి ఇరువురి భార్యాభర్తల సమస్య ను పరిష్కరించి ఇరువురి భార్యాభర్తల వారి కాపురం చక్కదిద్దినందుకు ఇరువురి కుటుంబాలు సీఐ ఎస్ ఐ కు కృతజ్ఞతలు తెలిపారు

## ఈడీ ముందు తన పేరు ప్రస్తావించారేమోనని జగన్ కలవరపడుతున్నారన్న కేశవ్

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 22,** జగన్ పై ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శలు గుప్పించారు. లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ విచారణలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఈడీ విచారణలో ఏం చెప్పారోనన్న భయంతో జగన్ కలవరపడుతున్నారని అన్నారు. ఈ కేసులో ఈడీ ముందు విజయసాయి తన పేరును ఎక్కడ ప్రస్తావించారో అన్న ఆందోళనతోనే జగన్ ప్రజల దృష్టిని మళ్లించేందుకు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.ప్రశాంతత కోల్పోయిన జగన్ తన వ్యక్తిగత భయాన్ని ప్రజల బాధగా చిత్రీకరిస్తూ గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు. క్రెడిబిలిటీ లేని వ్యక్తి క్రెడిట్ చోరీ అంటూ మాట్లాడటం హాస్యాస్పదం అని ఎద్దేవా చేశారు. తన బురదను ఎదుటివారిపై 3లో




## 13కేజీ వెండి, రూ. 30లక్షల భారీ చోరీ కేసును చేదించిన సిఐ,ఎస్ఐ




క్రైం కౌంటర్ కారంపూడి మండలంలోని నరమాలపాడు గ్రామ శివారులో ఇటీవల13కేజీల వెండి, రూ.30లక్షల భారీ చోరీ జరిగింది. గురువారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు... దుర్గి మండలం, దుర్గి గ్రామానికి చెందిన కలపవాయి నాగ సాంబశివరావు ఫిర్యాదు మేరకు.. ఈనెల 17వ తారీఖున సాయంత్రం 3గంటల సమయంలో మాచర్ల నుండి కారంపూడి మీదుగా పిడుగురాళ్లకు కారులో తీసుకువెళ్తున్న కలపవాయి నాగ సాంబశివరావు గుమస్తా కోటేశ్వరావు కుమారుడు అనిమిశెట్టి సాయి వెంకటేష్, తిరుమల వాసు నరమాలపాడు గ్రామ శివారులో ఆగి భోజనం చేస్తున్న సమయంలో గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు కారు అద్దాలు పగలగొట్టి 13 కేజీల సిల్వర్, రూ.30లక్షల డబ్బులను దొంగలించారు. దీంతో కలవాయి నాగ సాంబశివరావు కారంపూడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి.. విచారణ ప్రారంభించి ఐదుగురు నిందితులను పిడుగురాళ్లలోని తమ నివాసం వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగిందని సీఐ శరత్ బాబు, ఎస్సై వాసు గురువారం మీడియా సమావేశం లో తెలిపారు. ఏ1గా బొమ్మనేడి శ్రీనివాసరావు, ఏ2గా అనుముల శెట్టిసాయి వెంకటేష్, ఏ 3గా కందుకూరి నాని, ఏ4గా పెళ్లూరి ఆంజనేయులు, ఏ5గా మొగిలి అఖిల్ అనే ముద్దాయిలను పోలీసులు గురువారం అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ ఐదుగురు ముద్దాయిలు చెడు వ్యసనాలకు బానిసై .. కష్టపడి పనిచేసి డబ్బులు సంపాదించలేక .. తేలికగా డబ్బులు సంపాదించాలని పథకం ప్రకారం.. ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. అలాగే నిందితుల వాడిన టూ వీలర్ మూడు బైక్ లను, సెల్ ఫోన్ లను సిజ్ చేయడం జరిగిందని వెల్లడించారు. అనంతరం వారిని గురజాల కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు. ఈ కేసు చేదించడంలో సిబ్బంది పాత్ర ఎంతగానో ఉందని తెలిపారు.

## అవుకు సమీకృత బాలుర వసతిగృహమును సందర్శించిన ఐ హెచ్ఆర్ఎఫ్






క్రైమ్ కౌంటర్ న్యూస్ : అవుకు
అవుకు మండలంలోని సమీకృత బాలుర వసతిగృహమును ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఐ హెచ్ఆర్ఎఫ్ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్ కె. కంబగిరి స్వామి గురువారం సందర్శించారు వసతి గృహంలోని విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకుని పరిసరాల్లో ఉన్న ట్యాపులను మరియు టాయిలెట్స్ ను రూములను పరిశీలించారు అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అపరిశుభ్రంగా ఉంటే విద్యార్థులకు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి జబ్బులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు మెరుగైన విద్యను మంచి రుచికరమైన భోజనాన్ని అందించాలని వార్డెన్ సాగర్ తో తెలిపారు కార్యక్రమంలో ఐ హెచ్ఆర్ఎఫ్ కొలిమిగుండ్ల మండల ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నాగరాజు తదితర ఐ హెచ్ఆర్ఎఫ్ బృందం పాల్గొన్నారు

చల్లే ప్రయత్నాలు జగన్ ఇంకా మానలేదన్నారు.పాసు పుస్తకాలపై రూ.700 కోట్ల ప్రజాధనం ఖర్చు చేసి తన ఫొటోలు వేసుకునే హక్కు జగన్ కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ప్రజల ఆస్తులపై తన బొమ్మలు ముద్రించుకోవడం దురహంకారమని మండిపడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా రాష్ట్రంలో దోపిడీకి తెరలేపింది జగన్ ప్రభుత్వమేనని ఆరోపించారు. రీసర్వే, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మధ్య తేడా కూడా తెలియకుండా జగన్ మాట్లాడుతున్నారని అన్నారు.సొంత బాబాయిని హత్య చేసిన వారిని పార్టీలో చేర్చుకున్న వ్యక్తి జగన్ కాదా అని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి తప్ప ప్రజా సంక్షేమం జగన్ కు పట్టదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ చిన్న ఘటన జరిగినా దానికి రాజకీయ రంగు పులిముతూ కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా ధ్వజమెత్తారు.

## దశరథ రామిరెడ్డి సంస్మరణ సభలో పాల్గొన్న కోసూరు మండల నాయకులు





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు క్రోసూరు న్యూస్ : క్రోసూరు మాజీ ఎంపిపి అనుముల వెంకటరామిరెడ్డి సోదరుడు దశరథరామిరెడ్డి ఇటీవల మృతి చెందగ క్రోసూరులో గురువారం ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన కోసూరు మండల నాయకులు మరియు నియోజక వర్గ సీనియర్ టిడిపి నాయకులు కంచేటి సాయిబాబు ,ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు,కార్యక్రమంలో మాజీ యార్డు చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు,మన్నెం శ్రీనివాస్,నలజాల కోటి,రాము,నీలం రామరామారావు, నరసింహారెడ్డి,సీతారెడ్డి ,చంటి,గోవిందు,తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా అశ్వర్థ నారాయణ స్వామి మేళా

**పటిష్ట బందోబస్తు నిర్వహించిన ఎ.ఎస్పీ. రోహిత్ కుమార్ చౌదరి.!!**





పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 22 రిపోర్టర్ సి. రాము :అనంతపురం జిల్లా పెద్ద పప్పూరు మండలం చిన్న పప్పూరు గ్రామంలో వెలిసినటువంటి అశ్వర్థ నారాయణ స్వామి తిరుణాల అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ. పి.జగదీష్ ఆదేశాల మేరకు ఎలాంటి ఘటనలకు తావు లేకుండా గట్టి చర్యలు చేపట్టాలని తాడిపత్రి ఎ.ఎస్పీ. రోహిత్ కుమార్ సూచనల మేరకు పటిష్ట బందోబస్తు చేపట్టాలని సూచించారు. పెద్దవడగూరు, సి.ఐ రామసుబ్బయ్య, పెద్దపప్పూరు ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి, తో కలిసి అశ్వర్థ నారాయణ స్వామి దేవాలయం పరిసరాలలో ఏఎస్పీ పర్యటించారు. మాఘ మాసం పురస్కరించుకుని ఆదివారాల రోజుల్లో జిల్లా నుండే కాకుండా ఇతర రా(ష్టాలు, ప్రాంతాల నుండి భక్తులు అధికంగా తరలి వచ్చే అవకాశముందన్నారు. భక్తుల తాకిడికి అనుగుణంగానే పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. బ్యారికేడ్లతో కల్గిన క్యూలైన్లు నిర్వహించి తోపులాటలు లేకుండా సాఫీగా దర్శన భాగ్యం కలిగేలా విధులు నిర్వర్తించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తగిన పోలీసు సిబ్బంది బందోబస్తు విధుల్లో ఉండి దొంగతనాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలలో భాగంగా క్రైం బృందాలచే గట్టి నిఘా ఏర్పాటు చేశారు.

## పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న తెనాలి, వెన్న



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : మోతడక చలపతి ఇంజనీరింగ్ కాలేజీ లో జరిగిన మాజీ ఎమ్మెల్యే చలపతి విద్యా సంస్థల చైర్మన్ వైవి ఆంజనేయులు పుట్టినరోజు వేడుకల్లో తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి గుంటూరు మాజీ మిర్చి యార్డ్ చైర్మన్ వెన్న సాంబశివరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వైవి ఆంజనేయులు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు


## ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కంతేటి బ్రహ్మయ్య నియామకం



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు ఆంధ్ర ప్రదేశ్ : భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కంతేటి బ్రహ్మయ్య ని నియమిస్తూ ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఎస్సీ మోర్చా కమిటీని గురువారం విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకమైన కంతేటి బ్రహ్మయ్య మాట్లాడుతూ గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా, తాడికొండ అసెంబ్లీ కన్వీనర్ గా, జిల్లా మీడియా ప్యానల్ లిస్ట్ గా తదితర బాధ్యతలో పని చేసిన వారికి ఇప్పుడు ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు .ఎస్సీ వర్గాలలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని బ్రహ్మయ్య అన్నారు . తనకు ఈ బాధ్యత రావడానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్, రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్ జి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్,పార్లమెంటు సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ నారాయణ, జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు , రాష్ట్ర నాయకులు చరక కుమార్ గౌడ్ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర అభివృద్ధి కొరకు నిరంతరం కష్టపడుతున్న చంద్రన్న కొమ్మలపాటి



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కొరకు, రాజధాని నిర్మాణం కొరకు, ప్రజల అభివృద్ధి కొరకు, గౌరవ ముఖ్యమంత్రివర్యులు చంద్రన్న లోకేష్ బాబు నిరంతరం పగలనకా, రేయి అనక అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా మాజీ అధ్యక్షులు, పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ గురువారం అన్నారు . చంద్రన్న నవ యువకుడిలా నిద్రాహారాలు మాని ప్రపంచమంతా తిరుగుతూ పెట్టుబడులను రాష్ట్ర అభివృద్ధి కొరకు తీసుకురావడానికి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు . అ భగవంతుడు చంద్రబాబు గారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీధర్ అన్నారు . రాష్ట్ర అభివృద్ధి రాజధాని నిర్మాణం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతాయని చెప్పారు . గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసి ప్రజలను అధోగతి పట్టించిందని ఆవేదన వ్యక్తం చేశారు . మరలా ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఆయన అన్నారు .


# సినిమా




## ఐటమ్ సాంగ్స్ చేయడానికి రెడీ..

కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, విలన్ పాత్రలు చేయడానికి కూడా వెనుకాడని నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, తాజాగా తన కెరీర్ గురించి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసింది. ముఖ్యంగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'స్పెషల్ సాంగ్స్' గురించి రష్మిక ఇచ్చిన క్లారిటీ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఐటమ్ సాంగ్స్ చేయడానికి తాను సిద్ధమేనని చెబుతూనే, దర్శక నిర్మాతలకు ఒక గట్టి షరతు విధించింది. ఆ షరతు ఏంటి? తన పెళ్లి గురించి వస్తున్న వార్తలకు రష్మిక ఇచ్చిన సమాధానం ఏంటో తెలుసుకుందాం.రష్మిక మందన్న ప్రయాణం 'ఛలో' సినిమాతో మొదలైంది. ఆ తర్వాత వచ్చిన 'గీత గోవిందం' ఆమెను యువత ఆరాధ్య దైవంగా మార్చేసింది. ఇక 'పుష్ప' సిరీస్?తో పాన్ ఇండియా స్థాయిలో నంబర్ వన్ స్టార్?గా ఎదిగింది. తెలుగులో మహేష్ బాబు, అల్లు అర్జున్ వంటి స్టార్ల సరసన నటించిన రష్మిక, ఇటీవల 'గర్ల్ ఫ్రెండ్' అనే లేడీ ఓరియెంటెడ్ సినిమాతో తనలోని నటిని మరోసారి నిరూపించుకుంది.స్పెషల్ సాంగ్స్ -- రష్మిక కండీషన్.. చాలామంది స్టార్ హీరోయిన్లు స్పెషల్ సాంగ్స్ (ఐటమ్ సాంగ్స్) లో మెరుస్తుంటారు. దీనిపై రష్మిక మాట్లాడుతూ.. "నాకు స్పెషల్ సాంగ్స్ చేయాలనే ఉంది, కానీ నాదో చిన్న కండీషన్. ఆ సినిమాలో నేనే హీరోయిన్?గా ఉండాలి, అప్పుడే స్పెషల్ సాంగ్ చేస్తాను. అయితే కొందరు స్పెషల్ డైరెక్టర్ల కోసం మాత్రం నా ఈ షరతును పక్కన పెట్టి సాంగ్స్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాను" అని వెల్లడించింది. తన అభిమానులకు అన్ని జానర్లలో వినోదాన్ని అందించడమే తన లక్ష్యమని ఆమె స్పష్టం చేసింది.ఇండియాలో అత్యధిక పారితోషికం తీసుకునే హీరోయిన్ రష్మికేనని వస్తున్న వార్తలపై ఆమె సరదాగా స్పందించింది. "అందులో ఎలాంటి నిజం లేదు, కానీ ఆ రూమర్ నిజం అవ్వాలని నేను కూడా కోరుకుంటున్నాను" అంటూ నవ్వేసింది. ఇక విజయ్ దేవరకొండతో ప్రేమ, నిశ్చితార్థం మరియు పెళ్లి గురించి అడిగిన ప్రశ్నలకు "సమయం వచ్చినప్పుడు అన్నీ చెబుతాను" అని సమాధానాన్ని దాటవేసింది.

రష్మిక చేతిలో ప్రస్తుతం క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. మైసా.. తెలుగులో రాబోతున్న మరో లేడీ ఓరియెంటెడ్ సినిమా. బాలీవుడ్ లో నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం కాక్టెయిల్ 2. అట్లీ-అల్లు అర్జున్ ప్రాజెక్ట్ లో రష్మిక మొదటిసారి విలన్ పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఒకవైపు కమర్షియల్ సినిమాలు, మరోవైపు ప్రయోగాత్మక పాత్రలతో రష్మిక తన కెరీర్?ను అద్భుతంగా ప్లాన్ చేసుకుంటోంది. ఈ ఏడాది ఆమె పెళ్లి జరిగే అవకాశం ఉందన్న వార్తల మధ్య, సినిమాల విషయంలో ఆమె తీసుకునే నిర్ణయాలు ఎలా ఉంటాయో చూడాలి.





## జామకాయ వీరికి యమ డేంజర్.. తిన్నారో ఈ సమస్యలు ఖాయం..

ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన సూపర్?ఫ్రూట్స్?లో జామపండు ఒకటి. కేవలం రుచిలో మాత్రమే కాదు పోషకాల విషయంలోనూ ఇది మేటి. జామపండులో విటమిన్ సి, డైటరీ ఫైబర్, పొటాషియం, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఒక జామపండులో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచి, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మం ముడతలు పడకుండా కాపాడి, యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. అధికంగా ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీని గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల షుగర్ ఉన్నవారు మితంగా తీసుకుంటే మేలు జరుగుతుంది. అయితే ఆరోగ్యానికి అమృతంలా పనిచేసే జామపండు.. కొంతమందికి మాత్రం ఇబ్బందులను తెచ్చిపెడుతుంది.జర భద్రం.. వీరు జామపండు తినేటప్పుడు జాగ్రత్త!

ఉబ్బరం -- గ్యాస్ సమస్య ఉన్నవారు

జామలో ఫ్రక్టోజ్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. శరీరం గ్రహించగలిగే దానికంటే ఎక్కువ విటమిన్ సి తీసుకున్నప్పుడు అది ప్రేగులలో కిణ్వ ప్రక్రియకు దారితీసి గ్యాస్, కడుపు ఉబ్బరాన్ని కలిగిస్తుంది. ముఖ్యంగా నిద్రపోయే ముందు జామపండు తింటే ఈ సమస్య మరింత పెరుగుతుంది.

మధుమేహం ఉన్నవారు

జామపండు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల షుగర్ ఉన్నవారికి ఇది మంచిదే. కానీ అతిగా తింటే మాత్రం రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు రోజుకు 1-2 చిన్న పండ్లకు మాత్రమే పరిమితం అవ్వడం మంచిది.వంటి సున్నితమైన జీర్ణశయాంతర సమస్యలు ఉన్నవారికి జామలోని అధిక ఫైబర్ చికాకు కలిగించవచ్చు. దీనివల్ల కడుపు తిమ్మిరి, విరేచనాలు లేదా అధిక అపానవాయువు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి వారు తొక్క తీసి తినడం లేదా వండిన రూపంలో తీసుకోవడం ఉత్తమం.

తామర లేదా సున్నితమైన చర్మం

జామ ఆకులలోని కొన్ని బయోయాక్టివ్ సమ్మేళనాలు సున్నితమైన చర్మం ఉన్నవారికి అలెర్జీని కలిగించవచ్చు. దీనివల్ల చర్మం ఎర్రబడటం, దురద లేదా మంట రావచ్చు. చర్మ సమస్యలు ఉన్నవారు జామను వాడే ముందు నిపుణుల సలహా తీసుకోవాలి.

ఎలా తింటే సురక్షితం?

జామపండును ఖాళీ కడుపుతో కాకుండా భోజనంతో పాటు లేదా స్నాక్ లాగా చిన్న భాగాల్లో తీసుకోవడం మంచిది. ఏ పండైనా మితంగా తీసుకున్నప్పుడే అది ఔషధంగా పనిచేస్తుంది. మీకు పైన పేర్కొన్న ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, జామను మీ డైట్?లో చేర్చుకునే ముందు పోషకాహార నిపుణుడిని సంప్రదించండి.



## గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం తాగే అలవాటు మీకూ ఉందా

ప్రతి ఉదయం గోరు వెచ్చని నీటిలో నిమ్మ రసం కలిపి తాగడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులను దూరంగా ఉంచుతుంది. నిమ్మకాయలోని అధిక విటమిన్ సి కంటెంట్ జలుబును నివారిస్తుంది. నిమ్మకాయలో పొటాషియం కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది నరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. శరీర ఆమ్ల స్థాయిని నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. తరచుగా అనారోగ్యానికి గురికాకుండా రక్షణ కల్పిస్తుంది.నిమ్మ నీరు దంత కుహరాలు, పంటి నొప్పి, చిగుళ్ల నొప్పి వంటి దంత సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించగలదు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నిమ్మ నీరు తాగడం వల్ల మూత్రవిసర్జన సైతం మెరుగుపడుతుంది. ఇది శరీరం నుంచి విషాన్ని, వ్యర్థాలను తొలగిస్తుంది. అందువల్ల నిమ్మ రసం తాగడం వల్ల మెరిసే చర్మం పొందవచ్చు. ఇది జీర్ణ సమస్యలను పరిష్కరించడంలో కూడా చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో నిమ్మ నీరు తాగడం వల్ల జీర్ణ శక్తి పెరుగుతుంది. అజీర్ణంతో బాధపడేవారికి ఈ నిమ్మ నీరు అద్భుతంగా పనిచేస్తుంది.అయితే ఈ నిమ్మకాయ నీటిని తప్పుడు సమయంలో, తప్పుడు మార్గంలో తాగితే ఆరోగ్యానికి విషం మాదిరి ప్రతికూలంగా పని చేస్తుంది. యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యలు ఉన్నవారు ఖాళీ కడుపుతో నిమ్మ నీరు తాగడం అంత మంచిది కాదు. నిమ్మ నీరు తాగడం వల్ల దంతాల ఎనామిల్ దెబ్బతింటుందని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా నోటిలో పుండ్లు ఉంటే నిమ్మ నీటిని తాగడం వల్ల అవి మరింత తీవ్రతరం అవుతాయి.

విషప్రయోగం జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఎల్లప్పుడూ గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి తాగడం మంచిది. తాగిన వెంటనే పళ్ళు తోముకోకూడదు. రోజుకు ఒకటి కంటే ఎక్కువసార్లు నిమ్మ నీరు తాగకూడదు. ఈ నీటిని నేరుగా తాగడం కంటే స్ట్రా ద్వారా తాగడం వల్ల ఎనామిల్ సురక్షితంగా ఉంటుంది. అల్సర్లు లేదా తీవ్రమైన అసిడిటీ ఉంటే ఈ నీళ్లు అస్సలు తాగకూడదు. అవసరమైతే వైద్యుడిని సంప్రదించడం మరచిపోకూడదు.

## సెలక్టర్లూ..ఇంకా ఎన్ని సెంచరీలు కొట్టాలి?

హైదరాబాద్?లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్?లో ముంబై బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ మరోసారి తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్న హైదరాబాద్ జట్టు మొదట్లో ముంబైని గట్టిగానే దెబ్బతీసింది. కేవలం 82 పరుగులకే ముంబై 3 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన సర్ఫరాజ్ ఖాన్, అద్భుతమైన పోరాట పటిమను కనబరిచాడు. ఒత్తిడిలో కూడా ఏమాత్రం తడబడకుండా కేవలం 120 బంతుల్లోనే తన సెంచరీ మార్కును అందుకున్నాడు. అతని ఇన్నింగ్స్?లో 9 ఫోర్లు, 4 భారీ సిక్సర్లు ఉండటం విశేషం.

సర్ఫరాజ్ ఖాన్ ప్రస్తుతం తన కెరీర్?లో అత్యుత్తమ ఫామ్?లో ఉన్నాడని చెప్పడంలో అతిశయోక్తి లేదు. గత కొద్ది నెలలుగా అతను ఆడిన ప్రతి ఫార్మాట్?లోనూ భారీ స్కోర్లు సాధిస్తున్నాడు. గతేడాది డిసెంబర్?లో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీ బాదిన అతను, ఆ తర్వాత విజయ్ హజారే ట్రోఫీలో గోవాపై 157 పరుగులతో వీరవిహారం చేశాడు. ఇప్పుడు మళ్లీ రంజీ ట్రోఫీలో అదే జోరును కొనసాగిస్తూ 22 జనవరి 2026న హైదరాబాద్?పై సెంచరీతో మెరిశాడు. ఈ సెంచరీతో ముంబై స్కోరును 250 పరుగుల దాటించి జట్టును సురక్షితమైన స్థితిలో నిలబెట్టాడు.

ఫస్ట్ క్లాస్ క్రికెట్?లో సర్ఫరాజ్ ఖాన్ గణాంకాలు చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. ఇప్పటివరకు ఆడిన 61 మ్యాచ్?ల్లోనే ఇది అతనికి 17వ సెంచరీ. అంతేకాకుండా 16 హాఫ్ సెంచరీలు కూడా సాధించాడు. 60కి పైగా సగటుతో పరుగులు చేస్తున్న సర్ఫరాజ్, దేశవాళీ క్రికెట్?లో ఒక ఐకాన్?గా మారిపోయాడు. అయినప్పటికీ టీమిండియాలో రెగ్యులర్ ప్లేయర్ గా మారడానికి అతను ఇంకా పోరాడాల్సి రావడం గమనార్హం. గతంలో ఇంగ్లాండ్ సిరీస్?లో మంచి ప్రదర్శన చేసినా, సీనియర్ల రాకతో జట్టులో స్థానం కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ముందున్న 12 నెలల్లో ఆసియా గడ్డపై భారత్ సుమారు 8 టెస్ట్ మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. ఇలాంటి సమయంలో స్పిన్?ను సమర్థవంతంగా ఎదుర్కొనే సర్ఫరాజ్ ఖాన్ వంటి ప్లేయర్ ఫామ్?లో ఉండటం టీమిండియాకు పెద్ద ప్లస్ పాయింట్. కేవలం టెస్టులకే కాదు, పరిమిత ఓవర్ల క్రికెట్?లో కూడా తాను వేగంగా ఆడగలనని ఈ ఇన్నింగ్స్ ద్వారా నిరూపించాడు. సర్ఫరాజ్ నిలకడ చూస్తుంటే సెలక్టర్లు అతడిని ఇకపై విస్మరించడం దాదాపు అసాధ్యమని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## .బంగ్లా స్థానాన్ని భర్తీ చేయగలదా?

టీ20 ప్రపంచకప్ 2026 ఆరంభానికి ముందే ఒక దేశం టోర్నీ నుంచి తప్పుకోవడం క్రికెట్ చరిత్రలో అరుదైన ఘటన. భారత్?లో తమకు భద్రత లేదని, తమ మ్యాచ్?లను శ్రీలంకకు మార్చాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఐసీసీని కోరింది. అయితే, నిపుణుల నివేదికల ప్రకారం భారత్?లో ఎటువంటి ప్రమాదం లేదని ఐసీసీ తేల్చిచెప్పింది. జనవరి 21 వరకు ఇచ్చిన గడువులోగా బంగ్లాదేశ్ తన నిర్ణయాన్ని మార్చుకోకపోవడంతో, ఐసీసీ బోర్డు ఓటింగ్ నిర్వహించి ఆ జట్టును టోర్నీ నుంచి తొలగించాలని నిర్ణయించింది. దీంతో ర్యాంకింగ్స్, క్వాలిఫైయర్ ప్రదర్శన ఆధారంగా తదుపరి ఉత్తమ జట్టుగా ఉన్న స్కాట్లాండ్?కు ఈ అవకాశం దక్కింది.

నిజానికి స్కాట్లాండ్ జట్టు ఈసారి యూరోపియన్ క్వాలిఫైయర్లలో నాలుగో స్థానంలో నిలిచి నేరుగా అర్హత సాధించలేకపోయింది. కానీ ఐసీసీ నిబంధనల ప్రకారం.. ఏదైనా జట్టు తప్పుకుంటే ఆ ప్రాంతం నుంచి లేదా ర్యాంకింగ్స్ ఆధారంగా మెరుగైన జట్టును తీసుకోవాల్సి ఉంటుంది. స్కాట్లాండ్ ప్రస్తుతం టీ20 ర్యాంకింగ్స్?లో 14వ స్థానంలో ఉండి, క్వాలిఫై కాని జట్లన్నింటిలో అగ్రస్థానంలో ఉంది. దీంతో బంగ్లాదేశ్ ఉన్న గ్రూప్-సి(ఇంగ్లాండ్, వెస్టిండీస్, ఇటలీ, నేపాల్?లతో కూడిన గ్రూప్)లోకి స్కాట్లాండ్ ఎంటర్ కానుంది.

స్కాట్లాండ్?కు ఇలాంటి అదృష్టం వరించడం ఇది మొదటిసారి కాదు. గతంలో 2009 టీ20 ప్రపంచకప్ సమయంలో కూడా జింబాబ్వే జట్టు రాజకీయ కారణాలతో తప్పుకోగా, అప్పుడు కూడా స్కాట్లాండ్? జట్టుకే వైల్డ్ కార్డ్ ఎంట్రీ లభించింది. స్కాట్లాండ్ ఇప్పటివరకు 6 సార్లు టీ20 ప్రపంచకప్?లో పాల్గొంది. 2021లో సూపర్-12 దశకు చేరుకోవడమే ఆ జట్టు అత్యుత్తమ ప్రదర్శన. మొత్తం 22 మ్యాచ్?ల్లో 7 విజయాలు సాధించిన స్కాట్లాండ్, అసోసియేట్ దేశాల్లో బలమైన జట్టుగా పేరు తెచ్చుకుంది. ముఖ్యంగా 2024 వరల్డ్ కప్?లో ఇంగ్లాండ్ వంటి జట్లకు చుక్కలు చూపించిన చరిత్ర స్కాట్లాండ్ సొంతం.

బంగ్లాదేశ్ ప్రభుత్వం, బోర్డు తీసుకున్న ఈ నిర్ణయం ఆ దేశ క్రికెట్?కు పెద్ద దెబ్బ అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఐసీసీ నుంచి వచ్చే భారీ నిధులు కోల్పోవడంతో పాటు, భవిష్యత్తులో ఐసీసీ టోర్నీల్లో పాల్గొనడంపై కూడా ఆంక్షలు వచ్చే అవకాశం ఉంది. మరోవైపు స్కాట్లాండ్ ప్లేయర్లు మాత్రం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నారు. కోల్?కతా, ముంబై వేదికలుగా జరగనున్న ఈ మ్యాచ్?లలో స్కాట్లాండ్ ఏ మేరకు రాణిస్తుందో చూడాలి.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.